# వారఫలం

సోమిరెడ్డి జమున

uttam

స్టూడెంట్సు పాఠ్య పుస్తకాలతో కుస్తీపట్టే టైమ్ వచ్చింది. లెక్చరర్‌గా పనిచేస్తున్న నాకు స్టూడెంట్సు కిచ్చిన ప్రిపరేషన్ హాలిడేస్‌తో కొంత రెస్ట్ దొరికింది. నాకు దొరికిన రెస్ట్‌ను సద్వినియోగపర్చుకుంటూ, టేప్ రికార్డర్‌లో పాటలు వింటూ సోఫాలో పడుకున్న నాకు పోస్ట్‌మాన్ ఓ కవరందించి వెళ్ళిపోయాడు.

ఢిల్లీనుండి బావమరిది వ్రాసిన లెటర్‌లోని సారాంశం. 'అప్పుడే వాళ్ళకు ఎండల ప్రభావం చాలా ఎక్కువగా వుందనీ కాబట్టి తను పుట్టి పెరిగిన మారుమూల వున్న పల్లెటూరికి రాదల్చుకున్నాడనీ, అక్కను, మిమ్మల్ని చూసి చాలా రోజులయిందనీ, తప్పక మీరిద్దరుకూడా ఈ శెలవలకు రావాలనీ, శెలవలన్నీ ఆనందంగా గడిపేద్దామనీ వ్రాశాడు

ఆ ఉత్తరం చూసి నా శ్రీమతి పరమానంద భరితురాలైంది. ఏమైనాగానీ వెళ్ళాలండీ, స్వరూప్‌నీ చిత్రాని చూసి చాల రోజులయిందంటూ షంటడం ప్రారంభించింది. సూర్య భగవానుడి తీవ్ర దృష్టి తిరుపతి మీద పడే వరకు మా ఆవిడ కోర్కె తీర్చాలన్పించలేదు కానీ యాన్యువల్ ఎగ్జామ్స్ అయిపోయి కాలేజీలకు శెలవలివ్వగానే ఇక సమ్మర్ ప్రభావం నా మీద పనిచేయడం మొదలెట్టింది. నాకూ అత్తవారి వూరికెళ్ళి బావమరిదితో కాలక్షేపం చేస్తూ ఆ పల్లె వాతావరణంలో, చల్లటి వేప చెట్ల నీడలో, పచ్చని పైరుగాలిలో సేదదీర్చుకోవాలనిపించింది. నాలో ఆ కోర్కె విజృంభించగానే నా భార్య పోరు పడలేనట్లు నటించి ప్రయాణానికి సిద్ధమయ్యాను.

అత్తగారి వూరిలో పాదం మోపగానే నా ఆశలన్నీ ఆవిరయ్యాయి. నాకై అమర్చిన బెడ్ రూమ్‌లో వేడి గాలులు సర్వ స్వతంత్రంగా తిరుగుతున్నాయి.

పైరుగాలి పీల్చే ఉద్దేశంతో మామగారు పొలాలకు వెళ్తుంటే వెంటపడ్డాను. అక్కడ పశువుల కాపర్లు మోటారు ఇంజన్ల దగ్గరున్న నీళ్ళలో జలకాలాడుతుంటే చెమటతో తడిసిపోయిన నా టెరీకాట్ బట్టలు ఆ నీళ్ళలో మునిగే గోసి పాతల్ని చూసి ఈర్ష్యపడ్డాయి. ఓ మునుగు మునగాలనిపించే నా కోరికకు నా లెక్చరర్ పదవి ప్లస్ అత్తవారి వూరు అడ్డొచ్చాయి.


భోంచేసి ఫేన్‌గాలిలో చెమటతో తడిసిన నా శరీరాన్ని ఆరబెట్టుకుంటున్నాను. చెమటకు ఫేన్‌గాలి తగలగానే చల్లగా సేదదీరినట్లయి నా కళ్ళు మూతలు పడ్డాయి. నాకు మెలుకువ వచ్చేసరికి కరెంటు కోతకు నిదర్శనంగా ఫేన్ బుద్ధిగా కదలకుండా వుంది. మళ్లా నా వళ్ళంతా చెమటతో తడిచిపోయింది.

నేను రూమ్ బయట కొచ్చేసరికి నా శ్రీమతి ప్రతిభ నాకు ఎదురొస్తోంది. అప్పటి వరకు బావిలో వేసుంచిన తాటికాయలు ఒక్కొక్కటి చేది బాత్‌రూమ్‌లో తొట్టిలోని చల్లటి నీళ్ళలో వేసే కార్యక్రమంలో వుంది.

"స్వరూప్‌ను, చిత్రాను పిలు అందరం కార్డ్స్ ఆడుకుందాం" అని ప్రతిభతో అంటే, ముసి ముసి నవ్వులతో చూపుడు వేలుతో రూమ్ వైపు చూపింది. అది ఈ పదిరోజులు స్వరూప్, చిత్రాల బెడ్‌రూమ్-కిటికీలు, తలుపులు అన్నీ బంధించేస్తున్నాయి.

"అబ్బ ఈ ఉక్కలో లోపలెలా వున్నారు.

స్వరూప్ సాయంత్రం వరకు గది నుండి బయటకు రాలేదు భోజనానికి కూడా మాతో కూర్చోలేదు ఎప్పుడు గలగల మాట్లాడే చిత్రా ప్రతిభతో కబుర్లు చెప్పకుండా స్వరూప్‌తో గదిలోనే వుంది కానీ మార్పల్లా గది తలుపులు తెరిచి వుండడమే అతని సుస్తికి కారణం వారఫలాలు!



తలుపులన్నీ వేసుకుని?" ఆశ్చర్యంగా అడిగాను.

"ఏమో! నాకెలా తెలుస్తుంది? స్వరూప్ నిద్ర లేచాక మీరే అడుగుదురు గానీ రండి తాటికాయలు కోసి పెడ్తాను తిందురు" అంటూ లాక్కెళ్ళింది.

ఆరాత్రి ఆరుబయట వరుసగా నాలుగు మంచాలు వేసి పరుపులు వేశారు. స్నానం చేసి ఒక మంచం మీద పడుకోగానే ఆ చల్లటి గాలికి ఏర్ కండిషన్ గదికూడా సరిపోలదని పించింది. అర్ధచంద్రుడు ఆకాశంలో అందంగా కనిపిస్తూంటే చూస్తూ పడుకున్నాను. హడా వుడిగా స్వరూప్ మంచాన్ని పైకెత్తుతున్నాడు. చిత్రా చప్పుడు చేయకుండా పరుపు అందుకుని వాళ్ళ రూమ్‌లోకి నడుస్తోంది.

"అదేమిటోయ్ కరెంటుకూడా లేదు అక్క డెలా పడుకోగలరు?" కంఠం పెద్దది చేసి అన్నాను.

ప్రతిభ గట్టిగా గిల్లింది నన్ను. గుసగుసగా అంది "ఈ చల్లదనంలో లేని ఆనందం వాళ్ళకా రూమ్‌లో వుంటుందేమో మధ్యలో మీ గొడవేంటి?" అని.

అంతటితో నా నోరు మూతపడింది.

* * *

కాఫీ టిఫిన్ల కార్యక్రమం పూర్తికాగానే ఏమీతోచక తెలుగు మాగజైన్స్ తీసుకుని చదవడం ఆరంభించాను.

"కార్డ్స్ ఆడుకుందాం బావా?" అంటూ స్వరూప్ వచ్చాడు.

"అలాగే. సీరియల్ చదువుతున్నాను. పూర్తికాగానే ఆడుకుందాం" అని సీరియల్ త్వరగా చదవడం లోమునిగిపోయాను.

"బావా వారఫలాలు చూస్తున్నాను నీ లగ్నం చెప్పు". ప్రక్కనే వున్న వారపత్రిక అందుకుని సీరియస్‌గా వారఫలాల్లో మునిగిపోయాడు స్వరూప్.

"ఎమ్. టెక్ చేశావు. ఇంకా ఈ నమ్మకాలేంటి స్వరూప్" కాస్త మందలింపు ధోరణిలో అన్నాను.

"తప్పకుండా జరుగుతాయి బావా. నీకు బొత్తిగా సెంటిమెంట్స్ లేవు" అంటూ తన లగ్నం కర్కాటకం అని పలుకుతూ చదువుతున్నాడు.

కర్కాటకం:—

ఈ వారంలో కొన్ని ఆకస్మిక పరిణామములు నెదుర్కొనగలరు. దూర ప్రయాణం గావించు అవకాశం వున్నది. మంగళవారం నుండి అధిక వ్యయము. ఆత్మీయులను కలుసుకుంటారు. కొనుగోళ్ళకు. ఆర్థిక వ్యవహారాలకు, చర్చలకు సారస్వత విషయాలకు ఈ వారం అనుకూలం. మీ ఆరోగ్యమందు అనుకూలత వుండదు. వారాంతరం నుండి మీరు దీర్ఘ వ్యాధులకు గురి అయ్యే ప్రమాదం ఉంది.

చక చక చదువుతున్న స్వరూప్ కంఠం పూడిపోయింది. ముఖం నల్లగా అయింది. పుస్తకం చల్లగా క్రిందకు జారిపోయింది. ఆలోచనల్లో మునిగిపోయాడు.

అదేమీ గమనించని నేను స్వరూప్‌ని కార్డ్స్ ఆడుకుందామని పిలిచాను.

"ఇప్పుడు కాదులే బావా నా మనసేం బాగ లేదు" అన్నాడు.

"అోదేం ఇప్పుడేగా పిల్చావ్" అని బలవంతంగా కూర్చోబెట్టాను. పది ఆటల్లోబాగా ఓడిపోయాడు. ఇక ఆడలేనట్లు వెళ్ళి తన రూమ్‌లో పడుకున్నాడు.

ఒంట్లో సుస్తీగా వుంది కాబోలని వదిలేసిన పుస్తకం మర్లా పట్టుకున్నాను.

స్వరూప్ సాయంత్రం వరకు గదినుండి బయటకు రాలేదు. భోజనానికి కూడా మాతో కూర్చోలేదు. ఎప్పుడు గలగల మాట్లాడే చిత్రా కూడా ప్రతిభతో కబుర్లు చెప్పకుండా స్వరూప్‌తో గదిలోనే వుంది. కానీ మార్పల్లా గదిలోని తలుపులు తెరిచి వుండడమే.

రెండు రోజులనంతరం స్వరూప్ సుస్తీకి కారణం . వారఫలాల్లో ఆఖరిలైన్. అదివిని నవ్వాగలేదు నాకు. ఒక్క వుదుటున వాళ్ళ బెడ్‌రూమ్ అనయినా ఆలోచించకుండా లోపలికెళ్ళి స్వరూప్‌ను ఆటపట్టించాను.

"నీకు తెలియదు బావా. వారఫలాల్లో ఎలా రాసుంటే అలాగే జరుగుతోంది. మా కొలీగ్ ఒకడు నీలాగే నమ్మేవాడు కాదు. ఆ వారంలో వాడికి జలగండం అని వ్రాసి వుంది. నేను ఎంత మొత్తుకున్నా వినకుండా బెస్త వాళ్ళ పడవలో ఎక్కి సముద్రంలో కెళ్లాడు థ్రిల్లింగ్‌గా వుంటుందంటూ. అంతే మరలా-తిరిగిరాలేదు. వున్నట్టుండి వచ్చిన గా.కి తట్టుకోలేక ఆ చిన్న పడవ మునిగిపోయింది" వణికే కంఠంతో అన్నాడు.

"సిల్లీగా మాట్లాడకు స్వరూప్ నీ లగ్నం కర్కాటకం. ఈ ప్రపంచంలో ఎన్ని కోట్ల మందికో వుండొచ్చు. అలాంటప్పుడు అందరికీ ఈ వారఫలం ఒకటే సందేశాన్ని ఇస్తే ఎంతమందికి ఇలా జరగాలంటావ్?"

"లేదు—లేదు. నువ్వేన్నయినా చెప్పు. ఈ వారం నాకు ఆరోగ్య దృష్ట్యా ప్రమాదం వుంది.... అసలు మీకు చెప్పలేదు గానీ నాలుగు రోజుల నుండి నా వీపుమీద మంటలు రేగుతున్నాయి"

నేను పకపకా నవ్వాను. "మంటలు, దురదలు, నొప్పులు ఇవి కూడా వ్యాధులేనా?"

"నీకసలు బొత్తిగా మెడికల్‌నాలెడ్జి లేనట్టుంది. ఇలా మంటలొచ్చే తర్వాత కుష్ఠువ్యాధి వచ్చేది"

నేను త్రుళ్ళిపడ్డాను. కాస్త మెత్తపడ్డాను.

"అయితే డాక్టరుకు చూపించుకుందాం, అంతేగాని భయపడుతూ కూర్చోడమేమిటి?"

అని కోప్పడి నేనే ఆ ప్రక్కవూర్లో వున్న మా మామగారి స్నేహితుడి దగ్గరకు తీసుకెళ్ళాను. ఆయన తన మిత్రుడి కొడుకు-అల్లుడు గావటంతో ఆనందంగా ఆహ్వానిస్తూ మా ఉద్యోగాలు—దానిలో కష్టనిష్ఠూరాలు మాట్లాడ్తూ స్వరూప్ వీపు అలా ఓ మారు పరికించి 'అదేం లేదు లేహోయ్ పౌడర్ వ్రాసుకో'. అనేసి. అంతటితో వదిలిపెట్టక భోజనాలకు ఏర్పాటు చేయించి, సాయంత్రం వరకు అక్కడే వుంచేశాడు.

స్వరూప్ చాలా నిరాశపడ్డాడు. ఆ డాక్టర్ మీద విశ్వాసం లేకపోయిందతనికి. 'నాకు కుష్ఠువ్యాధేమో' అనే సందేహాన్ని బయటపెట్టడానికి నామోషీ పడ్డాడు. తన నమ్మకాన్ని చిత్రాకు కూడా ఏర్పరిచాడేమోగానీ చిత్రా బాగా దిగులుపడిపోయింది.

మరో రెండు రోజుల్లో వీపుమీద మంటలు విపరీతంగా వున్నాయంటూ తన బెడ్‌ను వరండాలోకి మార్చాడు. వారంలో నాలుగు రోజులు గడిచిపోయాయి, ఆ నాలుగురోజులు స్వరూప్ సెంటిమెంట్సు పేరిట మా సరదాలు హరించుకుపోయాయి.

ఆ ఇంట్లో ఒక్కరూ నన్నూ, నా మాటల్నీ చెవుల కెక్కించుకోలేదు. 'డాక్టర్‌కు ఆ మాత్రం సందేహమన్నా రాకుండా వుంటుందా? వస్తే చెప్పరా?' అని ఎన్ని విధాల నచ్చజెప్పినా.

గంటలు గంటలే గడిపేస్తున్నాడు మా బావమరిది వెనకో అద్దం—ముందో అద్దం పెట్టుకొని. ఈ నాలుగు రోజుల్లోనే స్వరూప్ బాగా చిక్కిపోయాడు.

ఇంట్లో ఏమీ తోచక తోటదాకా వెళ్ళి



అప్పిచ్చువాడు

వైద్యనాధానికి మంచి డాక్టరనే పేరు వుంది డబ్బు దగ్గర మాత్రం కొంచెం గట్టి.


ఓ రోజు వైద్యనాధం దగ్గరికి అప్పారావు వచ్చి "మీరు వైద్యులా?" అన్నాడు.

"నాయనా! నేను వైద్యుడ్నే. కానీ అప్పు మాత్రం ఇవ్వలేను" అన్నాడు వైద్యనాధం.

—పి. శేషగిరిరావు (హైద్రాబాద్)

ఖర్చులు

—వేణు





### ఆహారం ఆట

"ఇవాళ నన్నో వేటగాడు తరుముకు వచ్చాడు వాడ్ని ముప్పతిప్పలు పెట్టి తప్పించుకు వచేసా....' అందో పులిపిల్ల తల్లితో.

"వెర్రిపిల్లా! వాడు మనకి ఆహారం.... ఆహారంతో ఎవరైనా ఆడుకుంటారా!" మందలించింది తల్లిపులి.

-కె. సత్యమూర్తి (తలవరం)

అక్కడ కాసేపుండి ఇంటికొచ్చేసరికి ఇంటి ముందంతా గుంపులు గుంపులుగా ఆడవాళ్ళు నిలబడి వున్నారు. దూరాన్నుంచే వాళ్ళను గమనించిన నేను ఒక్కమారు గతుక్కుమన్నాను. "బావా నీకు తెలియదు. ఇలాగే ఒళ్ళు మంటలతో ఒకాయన చనిపోయాడు. మందు ఏముందిలే అని వాళ్ళంతా తోసేశారట. పది రోజులయినా తిరక్కుండా భగభగమనే మంటలు ఒళ్ళంతా వ్యాపించి చనిపోయాడు. నాకు తెలుసు ఇదేంటో నన్నూ మింగేస్తుంది" అని సెంటుమెంటును జీర్ణం చేసుకున్న స్వరూప్ మాటలు గుర్తొచ్చాయి. ఒక్కక్షణం స్వరూప్ సెంటిమెంటు గెలిచిందేమోననే శంక నాలో దూరి అడుగు ముందుకుపడలేదు. ఇంతలో వాకిట్లో స్వరూప్ ప్రత్యక్షమవడంతో హాయిగా నిట్టూర్చాను.

లోపల చిత్రా ఎప్పుడు తెప్పించిందో ఓ కుప్ప పసుపు కొమ్ములు ప్రతి ఒక్క ముత్తయిదువకు పంచుతోంది. నాకెందుకో కొద్దిగా చిరాకనిపించింది.

స్వరూప్ కంగారుగా ఎదురొచ్చాడు.

"బావా! ప్లీజ్ మద్రాస్ కెళ్ళి స్కిన్ స్పెషలిస్టను కన్‌సల్ట్ చేద్దాం-నాకేమిటో బెంగగా వుంది" అన్నాడు.

అంతవరకు నాకు నచ్చింది.

ఆ రోజు మద్రాస్‌లో జరిగే రేసుల మూలంగా ఏ హోటల్లోనూ మాకు రూమ్ దొరకలేదు. ఎలాగైతేనేమి? టాక్సీకి ముప్పై రూపాయలు సమర్పించుకున్న తర్వాత ఒక ఏర్‌కండిషన్డ్ రూమ్ వంద రూపాయలకు దొరికింది. అక్కడనుండి స్కిన్ స్పెషలిస్ట దగ్గరకెళ్తే ఆయనకూ రేసులపిచ్చి వున్నట్లుంది రేపు రండి అని చెప్పారు. ఆ సాయంత్రం చొక్కా విప్పి వెనక్కు తిరిగి అద్దంలో చూసుకుంటున్నాడు స్వరూప్. తన మండే వీపును చూచుకునే కొద్దీ అతని మంటలు మరీ జాస్తవుతున్నాయి. ఇక నిలవలేనట్టు వేరే డాక్టరు దగ్గరకయినా వెళ్దామని పట్టుబటాడు

మరలా ఓ పది రూపాయలు ఆటోకి సమర్పించుకుని వెళ్ళాము. ఆయన కన్‌సల్టేషన్ అవర్స్ అయిపోయి కారులో పాదం మోపుతున్నాడు. హడావుడిగానే నేముందడుగేసి ధైర్యంగా.

"ఒక్కమారు ఈ పేషెంటును చూడగలరా?" అని ఇంగ్లీషులో మర్యాదగా అడిగాను.

"ఈరోజు మీకు అపాయింట్‌మెంట్ డేట్ ఇచ్చుందా?" అన్నాడు మా స్వరూప్ ఆతృత తెలియని డాక్టరు.

"లేదండీ" అన్నాను.

"అలాగయితే రేపు రండి" అని కారులో తుర్రుమన్నాడు.

డాక్టర్ అలా చెప్పి వెళ్ళాక "నాకుగుండెల మీద కూడా మంటగా వుంది" అని భయపడిపోవడం ప్రారంభించాడు. అతనిని డైవర్ట్ చేయను బలవంతంగా సినిమాకు లాక్కెళ్లాను. ఈ శెలవలిలా వృథా అయిపోవడం నాకూ చిరాగ్గా వుంది.

సినిమాలో లీనమయిపోయిన నన్ను స్వరూప్ మెల్లిగా తట్టి "నేనీ మంట భరించలేకుండా వున్నాను. రూమ్‌కెళ్తాను. నువ్వు పిక్చర్ చూసిరా" అన్నాడు.

సినిమా పూర్తిగా చూడాలని వున్నా సభ్యత కాదని అనుసరించాను. రూమ్ కెళ్ళాక మరలా చొక్కా విప్పేసి అద్దం ముందు నిల్చున్నాడు. అతని మెడ, వీపు, ఎద అంతా ఎర్రగా అట్టకట్టుకుపోయింది. నాకూ కొద్దిగా సందేహం కలిగింది. కుష్టువ్యాధి కాకపోయినా ఏదో స్కిన్ డిసీస్ అయ్యుంటుందనుకున్నా.

ప్రొద్దున్నే డాక్టరు దగ్గరకు పరిగెట్టాము. ఆయన మమ్మల్ని చూసి లోపలికి రమ్మన్నారు. మొదటి పేషెంట్ స్వరూప్ లాగున్నాడు. ఇంకా ఎవరూ రాలేదు.

"ఎలా వుంటుంది?" అని అడిగాడు.

వారం రోజుల నుండి చెప్తున్న పాటే చెప్పాడు స్వరూప్.

స్వరూప్‌ను చొక్కా తీయమన్నాడు. ఓ నిముషంసేపు ఒళ్ళంతా పరికించి చొక్కా వేసుకోమన్నాడు ఓ నిముషం మాట్లాడలేదు.

"మీదే వూరు?" అడిగారాయన.

ఒంగోలని చెప్పాను.

"అంత దూరాన్నుండి వచ్చారా?" అని ఆశ్చర్యపోయారాయన. ఆ తర్వాత మా బావాని కందని చూపొకటిచూసి లేచి లోపలికెళ్ళారు.

"ఇది అదే .... అదే వ్యాధే లేకపోతే ఆయన మౌనంగా లోపలికెందుకెళ్తాడు?" అన్నాడు స్వరూప్ దీనంగా.

"ఏదో టెస్ట్ చేస్తారు కాబోలులే" అని ధైర్యం చెప్పబోయాను.

"కుష్టు-చూస్తే చెప్పెయ్యొచ్చు దానికి టెస్ట్ ఎందుకు? నాకు ముందే తెలుసు నేను ఒక తన్ని ఇలాటి దశలో చూశానుకూడాను. ఆ తర్వాత నాకీళ్ళు ఒక్కొక్కటే ఊడిపోతాయి కాబోలు" అని కంఠం రుద్ధమయిపోగాఆగాడు.

"ఛీ....నీ చాదస్తం నువ్వూనూ. అసలు డాక్టర్‌గారిని చెప్పనీకాదూ!" అని కోప్పడ్డాను.

"నీకు తెలీదులే. నీకు మెడికల్ నాలెడ్జిలేదు. నా ఫ్రెండు డాక్టరు ఒకడున్నాడు. అతని దగ్గర ఇలాటి రోగాలుచూస్తూ వుంటాను."

నేను మాట్లాడలేదు.

"పాపం చిత్ర-నాదగ్గరకు రావద్దనిచెప్పాలి"




**Get rid of unwanted hair permanently by electrolysis**

You may even want a beautiful facial, make-up, or treatment for pimples with the latest scientific techniques. To get rid of your problems and look beautiful, just contact:

**Mrs. Kaisha Sawhney,**
A. G. B. Th. (London),
CASA-ROSA, 8-2-595/1, Road No. 10,
Banjara Hills, (Near Shivshivani School),
Hyderabad-500034. Phone 224689

# పత్రికా ప్రపంచంలో సరికొత్త సంచలనం

## జూలైలో విడుదల

# ఈ నెల ఆణిముత్యాలు

## సచిత్ర మాస పత్రిక

ప్రతి నెలా పోటీలు నిర్వహించి ఉన్నత ప్రమాణాలుగల
వైవిధ్యమున్న కధలు, కవితలు పాఠకులకు అందించే
ఏకైక తెలుగు మాస పత్రిక

ఇందులో....

★ ప్రతినెలా బహుమతి పొందిన కథలు, కవితలు.

★ నా మొదటికథ శీర్షికలో ప్రముఖ రచయిత(త్రు)ల మొదటి కథలు.

★ సీరయల్ నవల. రచన '?' ఈ నవల శైలినిబట్టి వారిపేరును తెలియజేసిన వారికి రు. 1116 బహుమానం వివరాలు ప్రారంభ సంచికలో.

★ సరికొత్త పజిల్. గెలుచుకోండి రు. 250.

★ స్త్రీలకు ప్రత్యేక ఆకర్షణ 'ఈనెల నెలత'

★ శ్రీ కలువకొలను సదానందగారి 'ఈ నెల కాలక్షేపం'

★ ఈ నెల సెంటర్‌స్ప్రెడ్, ఈ నెల సినిమా, ఈ నెల వింతలు, ఈ నెల జోకులు ఇంకా ఎన్నో....ఎన్నెన్నో హంగులతో ప్రతి పేజీ మిమ్మల్ని ఆకట్టుకోడానికి ముస్తాబవుతోంది.

1/8 డెమ్మిసైజు

వెల రూపాయి

★ ఏజెంట్లు కావలయును. ఆకర్షణీయమైన కమీషన్ వుంటుంది.

వివరాలకు:

మేనేజరు,
ఈ నెల ఆణిముత్యాలు,
చిత్తూరు నార్త్,
చిత్తూరు : 517004.




### ఎవరు ?

ఒళ్ళంతా దెబ్బలతో, కట్లతో హాస్పటల్‌లో వున్నాడు హరి. హరిశంద్రీ సుబ్బారావు కొడుకును చూద్దాని కొచ్చాడు.

"ఏం జరిగింది ?" ఆదుర్దాగా అడిగాడు.

"నేను, సుపీపాప్ మ్యూజిక్‌కి అనుగుణంగా డాన్స్ చేస్తున్నాం అంతలో మ్యూజిక్ అంటే పడని ఓ పెద్దమనిషి నన్ను అమాంతంఎత్తి బయటకువిసిరేశాడు" అన్నాడు హరి.

"ఎవరా పెద్దమనిషి ?" కోపంగా అడిగాడు సుబ్బారావు

"బహుశావాళ్ళనాన్నఅనుకుంటా" అన్నాడు హరి.

-ఎ. వెంకటరమణమూర్తి (హైద్రాబాద్)

---

నాకు ఈసారి డాక్టర్ మీద కోపమొచ్చింది, ఆ వ్యాధి ఏమిటో చెప్పేసి పోగూడదూ లోపలికి !

పావం డాక్టరుగారు రానే వచ్చారు. ఈసారి ఒంటరిగా రాలేదు. వెంట ఓ పన్నెండేళ్ళ కుర్రాడిని తీసుకొచ్చాడు. వాడి ఒంటిమీద పై భాగాన బట్టలులేవు.

"వీడిని చూడండి" అన్నాడు.

అచ్చు మాస్వరూప్‌లాగే వాడి వీపు అంతా ఎఱ్ఱగా కమిలిపోయి వుంది.

"నీకేమిటి జబ్బురా" అడిగాకాయన ఆ పిల్లాడి వంక చూస్తూ "పేలిందండీ" అన్నాడు వాడు అచ్చ తెలుగులో.

"అది అదేనండీ మీ జబ్బు కూడా" అని నవ్వారు డాక్టరుగారు.

"మీరు నాకు ఓ ముప్ఫయి రూపాయలు ఫీజు ఇవ్వబోతున్నారు గనుక ఈ పౌడర్ రాయండి" అని మైకోడెర్మ పౌడర్ ప్రిస్క్రిప్షన్ వ్రాసిచ్చారు.

ఆ పౌడర్ మేమూ మా ఇంట్లో సమ్మర్ రోజుల్లో వాడేదే.

నేను స్వేచ్ఛగా వారం రోజులకు స్వరూప్ ముందు నవ్వగలిగాను. అప్పటికీ సెంటిమెంట్సుకు ప్రతినిధి అయిన స్వరూప్ అంటున్న మాటలివి

"మంగళవారం నుండి అధిక వ్యయమని వారఫలాల్లో చెప్పారుగా అందుకే ఈ ఖర్చంతా అయింది" ✱